Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

8 Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 182 | Friday : 28.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :182 | శనివారం 28 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4



WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774




## గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

- ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో
- వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూట కట్టుకుంది
- అందుకే బాబు మెడలు వంచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- అశేష ప్రజాదరణ ఉన్న వైఎస్ జగన్‌పై సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా ప్రయోజనం ఉండదు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అనంతపురం**

అబద్దాలను ప్రచారం చేయడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం - మిగతా3లో

## టెక్నాలజీ ద్వారా జీరో క్రైం

- రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం
- దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్
- అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం
- సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించాం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం
- టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించాం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఐటీలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ అని వెల్లడించారు. అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. శుక్రవారం గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. జిందాల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండింగ్ - మిగతా3లో



## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి

- పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నది
- ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక



## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు

- కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది
- దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయింది

## మార్పు అంటే ఇదేనా?

- అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బండి సంజయ్ ఫైర్
- తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చింది
- ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం - మిగతా3లో



## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణం
- "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది
- కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది

### పురపాలక ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వానికి

## హైకోర్టు నోటీసులు

- తదుపరి విచారణను వచ్చే నెల 11కి వాయిదా
- నిర్మల్ పురపాలక సంఘం పాలకవర్గానికి గడువు ముగిసినప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని పిటిషన్ దాఖలు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

నిర్మల్ పురపాలక సంఘానికి సకాలంలో ఎన్నికలు నిర్వహించడంలేదంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 11కి వాయిదా వేసింది. నిర్మల్ పురపాలక సంఘం పాలకవర్గానికి గడువు ముగిసినప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని ఎస్.రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. - మిగతా3లో



## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..

- క్షమాపణ చెప్పాల్సిందే..
- 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు
- బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్

### కదులుతున్న ఫోన్

# ట్యాపింగ్ డొంక



- మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ప్రశ్నించనున్న సిట్
- ప్రభాకరరావుపై సుప్రీం కోర్టుకు సిట్
- సప్లిమెంట్ చార్జ్‌షీటుకు సిద్ధమవుతున్న విచారణ అధికారులు



3

*తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ముమ్మరం చేశారు సిట్ అధికారులు. ఇప్పటికే పలువురు రాజకీయ నేతల వాంగ్మూలం తీసుకున్నా పోలీసులు. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఫోన్ టాపింగ్ గురించి చర్చ. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక మంది రాజకీయ నాయకులను మొదలుకుని జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను సైతం టాప్ చేశారంటూ దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. అసలు నిజంగానే ఇంతమంది ఫోన్లను టాప్ చేసే అధికారం ప్రత్యేక అధికారులకు ఉంటుందా..? ఎవరి అనుమతులు తీసుకొని ఇంత మంది ఫోన్లను ట్యాప్ చేశారు..?*

# కుప్పం విద్యాహబ్‌గా అభివృద్ధి చెందుతుంది

## ద్రావిడ విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు





గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 27:

కుప్పంనియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వ విద్యాలయానికి ఇంజ నీరింగ్ కళాశాల మంజూరు ముఖ్య మంత్రికి విశ్వవిద్యాలయం కృతజ్ఞత కుప్పం నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రాధాన్యత తో, ద్రావిడ విశ్వవిద్యాలయం పునరుజ్జీవింపబడుతోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యం లో ద్రావిడ విశ్వవిద్యాలయానికి కొత్తగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం, పట్ల విశ్వవిద్యాలయం హృద య పూర్వక కృతజ్ఞతలు తెలిపింది.ఈ విద్యా సంవత్సరంలో నుంచే బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజరింగ్ (CSE) ,CSE ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ మెషీన్ లెర్నింగ్ కోర్సు లతో కళాశాల ప్రారంభం కానుంది. ఒక్కో కోర్సులో 60 సీట్లు కేటాయించబడ్డాయి. ఇది కుప్పం విద్యా రంగానికి సరికొత్త మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. ఇందులో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తోంది. ఔట్సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలుగా మొదటి దశలో రూ. 2.86 కోట్లు, రెండవ దశలో రూ.5.2 కోట్లు విడుదల చేయడంతో పాటు, మూడేళ్ల పాటు జీత భరోసా కొనసాగించేందుకు అంగీకరించడం విశేషం.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కి, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్‌కి, APSC HE ఛైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.వీరి సహకారం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంది. కుప్పం విద్యాహబ్‌గా మారుతున్న ప్రయోజనాలు: కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్, డిగ్రీ, బి.ఎడ్. కళాశాలలు ఉన్నాయి. తాజాగా మంజూరైన ఇంజనీ రింగ్ కళాశాలతో కలిపి కుప్పం సమగ్ర విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. ఈ సంద ర్భంగా విశ్వవిద్యాలయం పేర్కొన్న ప్రయోజనాలు ఇవే: గ్రామీ ణ విద్యార్థులకు నాణ్యమైన, ఖర్చు తగ్గిన విద్య అందు బాటు లోకి రాక. ఉపాధ్యాయులు, సిబ్బంది, అనుబంధ రంగాల్లో ఉద్యోగావకాశాల వృద్ధి.స్థానిక ఆర్థికవ్యవస్థకు బలమైన వృద్ధి (హాస్టళ్లు, ట్రాన్స్‌పోర్ట్, వాణిజ్యాలువృద్ధి). పరిశోధన, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం.చిత్తూరు జిల్లాలో విద్యా సమన్వయం మెరుగుపడి విద్యా ప్రమాణాలు పెరుగు తాయి. ద్రావిడ విశ్వవిద్యాలయం తదుపరి లక్ష్యంగా, చిత్తూరు జిల్లాలోని UG, PG, B.Ed. కళాశాలలను అనుబంధంగా తీసు కోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది."కుప్పాన్ని విద్యా కేంద్ర ముగా తీర్చిదిద్దేదిశగా ముఖ్య మంత్రి సహకారం ఎనలేనిది. విద్యారంగ పునాదులను బలపరిచే నిర్ణయాలని విశ్వ విద్యాల య ఉపకులపతి ఆచార్య ఎం.దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్ కొనియాడారు.

### శ్రీసిటీ-ఐసాన్ పరిశ్రమ వితరణతో

## నిర్మించిన విద్యావసతుల ప్రారంభం



**శ్రీసిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 27:**

శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా శ్రీసిటీలోని జపాన్ పరిశ్రమ ఐసాన్ ఆటో పార్ట్స్ ఇండియా సుమారు 18.80 లక్షలతో నిర్మించిన వివిధ విద్యా వసతులను ఐసాన్ మేనేజింగ్ డైరెక్టర్ యసనోరి సకావే, శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్సార్) నిరీషా సన్నారెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ విద్యా వసతులలో సూళూరుపేట ప్రభుత్వ బాలికల హైస్కూల్ లో 6.50 లక్షల ఖర్చుతో అదనపు మరుగుదొడ్లు, వంట గది నిర్మాణం, సత్యవేడు మండలం రామచంద్రపురం గ్రామంలో 12.30 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడీ భవనం నిర్మించారు.ఈ సందర్భంగా ఐసాన్ మేనేజింగ్ డైరెక్టర్ యసనోరి సకాయి మాట్లాడుతూ విద్యా వసతుల కోసం సీఎస్సార్ కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ తరహా మరిన్ని విద్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యులు అవుతామనని చెప్పారు. ఐసాన్ పరిశ్రమ సీఎస్సార్ చొరవను ప్రశంసించిన నిరీషా సన్నారెడ్డి, విద్య, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో శ్రీసిటీ ఫౌండేషన్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసాన్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ యూచి టొమిట, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ గోపాల్, ప్రొడక్షన్ కోఆర్డినేటర్ తోషిహిరో సనా, మ్యానుఫ్యాక్చరింగ్ డిజిఎం దేవనాథన్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ పాల్గొన్నారు. 600 పైచిలుకు విద్యార్థినిలున్న సూళూరుపేట హైస్కూల్లో గతంలో 12 మరుగుదొడ్లు మాత్రమే ఉండేవి. అవి సరిపోక పిల్లలు ఇబ్బందులకు గురయ్యేవారు. అలాగే రామచంద్రా పురంలో గతంలో ఒకే భవనంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ తరగతులు నిర్వహించేవారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో స్థలాభావం ఏర్పడింది. నూతన వసతుల ఏర్పాటుతో ఈ సమస్యలకు పరిష్కారం లభించింది. విద్యా వసతుల పట్ల స్కూల్ ఉపాధ్యా య బృందం, విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ ఐసాన్ కంపెనీ యాజమాన్యానికి హృదయపూర్వక కృత్జతలు తెలిపారు.

## ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**

శ్రీకాళహస్తి తొట్టంబేడు ఆయిల్‌ఫామ్ సాగుతో అధికలాభాలు పొందవచ్చని 3ఎఫ్ జోనల్ హెడ్ మురళి అన్నారు. శుక్రవారం తొట్టంబేడు మండలంలోని శివనాథపురం గ్రామంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌నిర్వహించారు. ఈ క్రమంలో రైతు నాగలక్ష్మి తన పొలంలో 155 ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ ఫాం సాగు ఆశాజనకంగా ఉందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చున్నారు. ఈ సాగుకు పురుగుమందులు, ఎరువులు పెద్దగా అవసరం ఉందన్నారు. ఒకసారి వేస్తే సుమా రు 6 సంవత్సరాల పాటు మంచి దిగుబడి ఇస్తుందన్నారు. నీరు కూడా పెద్దగా అవసరం లేదన్నారు. రైతులు ఆయిల్‌ఫాం సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ పార్టీ నాయకులు మోహన్‌నాయుడు కస్టర్ ఆఫీసర్ రవీంద్ర తదితరులు పాల్గొ న్నారు.

### హిందీ భాషా పరిక్షల్లో శ్రీకాళహస్తి

## గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 27:**

శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ భాషా పరిక్షలో ఏపిటి డబ్ల్యూ ఆర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఫిబ్రవరిలో నిర్వహించిన పరిక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. ఈ పరిక్షకు పాఠశాల నుంచి 73 మంది హాజరు కాగా ప్రథమ శ్రేణిలో ప్రవేశిక, ప్రథమ, మధ్యమ, ఉత్తమ, విశారద వరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానాచార్యులు శ్రీ. ఎన్. నాగేశ్వరావు తెలిపారు. ఎం. యోగితాబాయి, ఆర్. రేవతి, ఎం. శ్రావణి, ఎం. భార్గవి, అర్చనాంజలి బాయి, కే. పల్లవి ప్రథమ పరీక్షల్లో 93% మార్కులతో జిల్లాలో సంయుక్తంగా ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ పరీక్షలలో బి. అమృత 90% మార్కులతో జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన సమా వేశంలో విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యా యురాలు కె. విజయలక్ష్మి,ఇతర ఉపాధ్యాయులు మల్లీశ్వరి, భానుమతి,వేణు నాయుడు, నాగిరెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్‌లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 27:**



శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద వాహన చట్టాలపై శ్రీకాళహస్తి ప్రజలకు, యువ కులకు టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి, సిబ్బంది అవగా హన కల్పించడం జరి గింది. ఈ సందర్భం గా టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్‌కు బైకర్స్‌కు కచ్చితంగా ఇన్సూరెన్స్. డ్రైవింగ్ లైసెన్స్. పొల్యూషన్. అన్ని డాక్యుమెంట్స్ ఖచ్చితంగా ఉండాలని సూచించారు. లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని సూచించారు.

### డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 27:**

డా. వై.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల వేదురుకుప్పం నందు ప్రిన్సిపల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన ఎన్.ఎస్. ఎస్ విభాగం, ఐ.క్యూ.ఏ.సి పర్యవేక్షణలో "నిషా ముక్త్ భారత్ అభి యాన్" కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించారు. దేశంలో మాదకద్రవ్యాల వినియో గాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం చేపట్టిన "నిషా ముక్త్ భారత్ అభియాన్"కు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావా లపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ఉపన్యాసాలు ఇచ్చారు. మాదకద్ర వ్యాల రహిత సమాజాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను వివరించారు. మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చాగోష్ఠి నిర్వహించారు. పలువురు విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్య క్రమం ద్వారా విద్యార్థులలో సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించబడింది. ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం కోఆర్డి నేటర్, ఐ.క్యూ.ఏ.సి సమన్వయకర్త ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చివరగా కళాశాల నుండి భారతం మిట్ట సర్కిల్వరకు ర్యాలీగావెళ్లి మానవ హారం కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కుప్పం ద్రవిడ వర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు మంజూరు

### ప్రజల తరఫున కృతజ్ఞతలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**

కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఇంజ నీరింగ్ కోర్సులు మంజూరు చేయడం పట్ల కుప్పం ప్రజలు ఆనందాన్ని వ్యక్తంచేశారు. విద్యార్థులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తు న్న ఈ కోర్సులు మంజూరవడం కుప్పం విద్యాభివృద్ధి లో మరో కీలక ముందడుగుగా అభివృద్ధి చెందింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కి కుప్పం ప్రజలతరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేస్తూ,"కుప్పం విద్యారంగ అభివృద్ధికి ఇదిమైలురాయిగానిలుస్తుంది. చాలా కాలంగా విద్యార్థులు ఎదురుచూస్తున్న ఇంజనీరింగ్ కోర్సులు ఇప్పుడు సాధ్య మవ్వడం గర్వకారణం," అని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

### జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు..

**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**



సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని గందారమాకుల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొని పదవీ విరమణ చేస్తున్న వెంకటరమణారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో వెంకటరమణారెడ్డి 37 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో జిల్లాలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా బోధన చేశారన్నారు. వీరి వద్ద చదువుకున్న అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడడం ఉపాధ్యాయులకు గర్వకారణంగా మిగిలిపోతుందన్నారు. వీరి స్ఫూర్తితో పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు , గ్రామస్తులు పాఠశాల ప్రాంగణంలో త్రాగునీటి సమస్యను వారి దృష్టికి తీసుకురావడంతో జిల్లా పరిషత్ నిధులతో నూతన త్రాగునీటి బోరు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కమల్నాథ్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## పల్లంపేట వద్ద రోడ్డు ప్రమాదం ఆటో,బైక్ ఢీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 27:**

శ్రీకాళహస్తి మండలం యర్లపుడి గ్రామ చెందిన పల్లంపేట దగ్గర బైక్‌లో వస్తుండగా వీరిని ఆటో బలంగా ఢీకొట్టింది. వీరికి తీవ్ర గాయాలు అవ్వగా వెంటనే గాయపడ్డ వారికి పరామ ర్శించి ఆసుపత్రికి పంపిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించి ప్రత్యేక వైద్య సదుపాయాలు చేసి వారికి కావా ల్సిన ఏర్పాట్లు చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఇంటింట చెత్త సేకరణ



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్ జూన్ 27:**

స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచా యతీ రాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు పచ్చి కాపల్లంలో ఇంటింట చెత్త సేకరణ కార్యక్ర మాన్ని పరిశీలిస్తున్న జిల్లా పంచాయితీ అధికారి సుధాకర్ రావు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పురుషోత్తం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛమొరసనపల్లి




**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**

కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలోని మొరసనపల్లి పంచాయతీలో శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ మరసన పల్లి కార్యక్రమంను శాంతిపురం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్ నాయుడు ప్రారంభించారు. దాతల సహకారంతో మొరసనపల్లి రోడ్డు ఇరువైపులా అవెన్యూ రోడ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగామొక్కలు నాటారు. ఈ సందర్భంగా అవిన్యూ రోడ్ ప్లాంటేషన్ ఆర్థిక సహాయం చేసిన ఖుషి డైరీ యాజమాన్యం, సంగం డైరీ, సాయిరక్షా డైరీ, మాజీ సర్పంచ్ చెంగప్ప స్వామి, ఎస్ఎల్‌వి టమేటా, కేఎం టమో టా మార్కెట్ రమణాలను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాంతిపురం మండలం ఎంపీడీవో కుమార్‌తో పాటు కడ అడ్వైసింగ్ కమిటీ సభ్యురాలు సుగుణమ్మ, నందిగం ఉదయ్ కుమార్, చంద్ర, ఈ.రమేష్, గోపాల్, పంచాయతీ సెక్రెటరీ స్వాతి, స్థానిక నేతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు పట్టణ అధ్యక్షులుగా కంచి సూరి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**

అన్నమయ్యజిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరుపట్టణ అధ్యక్షులుగా దల వాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచి సూరి) ను ఎన్నిక చేశారు. కంచి సూరి మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలుగా పనిచేసిన వారికే గుర్తింపు ఇవ్వడం అభినందనీ యమని, తన మీద నమ్మకంతో అదే పదవిలో మూడోసారి కొనసాగించడం, సంతోషకర మని కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి,ఁచిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**



శక్తిక్షేత్రం బోయకొండగంగమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం రాహుకాల అభిషే కాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే వేదపండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. రాహుకాల సమయంలో అభిషేకంతో పాటు గంగమ్మను వివిధ పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి భక్తులను దివ్య దర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపించారు. వీరితో పాటు రాహుకాల అభిషేకము నందు దంపతులు పాల్గొన్నారు. అనంతరం పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## బోయకొండలో అన్నదాన శిబిరాన్ని పరిశీలించిన గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**

శక్తిక్షేత్రం బోయకొండగంగమ్మ దేవస్థానంలో నిర్వహించబడుతున్న ఉచిత అన్న ప్రసాద కేంద్రాన్ని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి పరిశీలించారు. భక్తులకు అందించే అన్న ప్రసాదం సుచిగా రుచిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని పారిశుద్ధ్యన్ని పాటించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. భోజన నాణ్యత పై భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలుగుదేశం పార్టీ నాయకులు బోయకొండ సుబ్బురెడ్డి రాధా అర్జున్ రాయల్ పవన్ కుమార్ ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవి దేవి ఆలయంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 27:**



చౌడేపల్లిమండలంలోని పంచాయతీ కేంద్రంపుధిపట్లలో గల వైష్ణవిదేవి ఆలయంలో జరుగుతున్న వారాహిమాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజున శుక్రవారం అమ్మవారి ఆలయంలో సౌందర్యలహరి పారాయణం వీనుల విందుల జరిగింది మహిళ భక్తురాళ్ళు ఆలయం ముందు కూర్చుని సౌందర్యల హరి పారాయణం చేశారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకరాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. శివ విష్ణు బ్రహ్మ స్వరూపమైన అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పలు ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులతో దేవస్థానం కిటకిటలాడింది ఆలయ నిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి భక్తులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. వారాహి దేవి నవరాత్రులలో అమ్మవారిని దర్శించి తరించాలని నిర్వాహకులు కోరారు.

# అమెజాన్‌లో క్రెడిట్ కార్డులపై బంపర్ ఆఫర్లు

భారతదేశంలో ఆన్‌లైన్ యాప్స్ ద్వారా కొనుగోళ్లు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ వంటి యాప్స్ ద్వారా ఆర్డర్స్ చేసే వారు పెరిగారు. గతంలో వస్తువులు ఇంటికి వస్తాయో? రావో? అనే అనుమానంతో క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్‌ను ఎంచుకునేవారు. క్రమేపి డిజిటల్ పేమెంట్స్ కూడా పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడంతో ఎక్కువ మంది రోజువారీ అవసరాల కోసం ఆన్‌లైన్ షాపింగ్ నుంచి యుటిలిటీ బిల్లు చెల్లింపుల వరకు డిజిటల్ లావాదేవీల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో క్రెడిట్ కార్డులు చాలా మందికి ప్రాధాన్యత ఉన్న చెల్లింపు సాధనంగా మారాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల ఖర్చుపై గిఫ్ట్స్, ఈఎంఐ ఎంపికలు, సురక్షిత చెల్లింపులు, ప్లాట్‌ఫారమ్‌లలో ఇబ్బంది లేని లావాదేవీల కారణంగా క్రెడిట్ కార్డుల చెల్లింపులు పెరిగాయి. ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై భారీ డిస్కౌంట్లు, జీరో ఈఎంఐ ఎంపికలతో పాటు అగ్ర బ్రాండ్లపై ఆకర్షణీయమైన డీల్స్ అందిస్తుంది. అయితే వీటి కోసం ముందుగా మీరు మీ క్రెడిట్ కార్డును మీ అమెజాన్ ఖాతాకు లింక్ చేసుకోవాలి. అమెజాన్ మొబైల్ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసి ఆపై మీ రిజిస్టర్డ్ ఈ-మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబర్‌ను ఉపయోగించి మీ ప్రస్తుత ఖాతాలోకి లాగిన్ అవ్వాలి. మీరు కొత్త యూజర్ అయితే ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) నమోదు చేయాల్సి ఉంటుంది. ఎడమ వైపున ఉన్న మెనూను ఎంచుకుని మై అకౌంట్‌లోకి వెళ్లాలి. 'అమెజాన్ పే' విభాగం కింద 'చెల్లింపు ఎంపికలను నిర్వహించు'పై నొక్కాలి 'చెల్లింపు పద్ధతిని జోడించు' ఎంచుకోవాలి. ఆపై 'క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌ను జోడించు'




ఎంచుకోవాలి.మీ కార్డు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మీ కార్డ్ నంబర్, గడువు తేదీ, సీవీవీ, కార్డ్ హోల్డర్ పేరు నమోదు చేయాల్సి ఉంటుంది. సమాచారాన్ని సేవ్ చేయడానికి 'మీ కార్డ్‌ని జోడించు' ఎంచుకోవలి. మీ బ్యాంక్ పంపిన ఓటీపీను ఉపయోగించి ధ్రువీకరణను పూర్తి చేయాలి. అప్పుడు మీ కార్డ్ మీ అమెజాన్ ఖాతాకు సురక్షితంగా యాడ్ అవుతుంది. ఇలా యాడ్ చేయడం వల్ల ప్రతి లావాదేవీకి మీ క్రెడిట్ కార్డ్ నంబర్‌ను నమోదు చేయకుండా ఉండటానికి ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం మీ కార్డ్ వివరాలను సేవ్ చేసే ఎంపికను కూడా మీరు ఎంచుకోవచ్చు. అమెజాన్ ఎన్క్రిప్షన్ ఆధారిత వ్యవస్థలు, పేమెంట్ కార్డ్ ఇండస్ట్రీ డేటా సెక్యూరిటీ స్టాండర్డ్ సమ్మతితో సురక్షిత చెల్లింపులను నిర్ధారిస్తుంది. వినియోగదారులు సురక్షితమైన నెట్‌వర్క్‌ల ద్వారా మాత్రమే కార్డులను జోడించాలని, ఓటీపీలు లేదా సీవీవీలు వంటి సున్నితమైన వివరాలను ఎప్పుడూ పంచుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఈ యాప్ ద్వారా మల్టీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను నిల్వ చేయడానికి అనుమతిస్తుంది.

# ఐటీఆర్ గడువు దాటిన తర్వాత దాఖలు చేస్తే వడ్డీ, జరిమానా చెల్లించాలి?

ఇది ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు చెల్లించే లేదా చూపించే పన్ను బాధ్యత. ఇది మన మొత్తం పన్ను బాధ్యత ఎంత? ఎంత టీడీఎస్ తగ్గింపు ఉంటుంది? ఎంత అడ్వాన్స్‌డ్ టాక్స్ చెల్లించాము మొదలైన వాటిని లెక్కిస్తుంది. ఈసారి ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి జూలై 31గా ఉన్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. ఫారమ్ 16 అందకపోవడం వంటి వివిధ కారణాల వల్ల ఐటీఆర్ దాఖలు ఆలస్యం కావచ్చునని ఆందోళన చెందుతున్న పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఉపశమనం కలిగించింది. అయితే, జూలై 31లోపు స్వీయ-అంచనా పన్ను చెల్లించాలా వద్దా అని కొంతమంది ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో తమ సందేహాలను వ్యక్తం చేశారు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక కొంతమంది నిపుణుల అభిప్రాయాలను కోరడం ద్వారా ఈ ప్రశ్నకు ముగింపు పలికింది. ఐటీ రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినందున, స్వీయ-అంచనా పన్ను చెల్లించడానికి కూడా సమయం ఉంటుంది. గతంలో జూలై 31 లోపు పన్నులు చెల్లించాల్సి ఉండేది. ఆ తర్వాత చెల్లిస్తే జరిమానా చెల్లించాల్సి వచ్చేది. అదనంగా వడ్డీతో సహా పన్ను చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు సెప్టెంబర్ 15 వరకు గడువు ఉంది. ఇది మనం ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు చెల్లించే లేదా చూపించే పన్ను బాధ్యత. ఇది మ




న మొత్తం పన్ను బాధ్యత ఎంత? ఎంత టీడీఎస్ తగ్గింపు ఉంటుంది? ఎంత అడ్వాన్స్‌డ్ టాక్స్ చెల్లించాము మొదలైన వాటిని లెక్కిస్తుంది. చివరకు, ఏదైనా పన్ను బకాయి ఉంటే దానిని చెల్లించాలి. సెప్టెంబర్ 15 తర్వాత మీరు పన్నులు చెల్లిస్తే, మీరు 1% వడ్డీ చెల్లించాలి. ఈ వడ్డీ నెలవారీగా ఉంటుంది. మీరు ముందస్తు పన్ను చెల్లించకపోతే లేదా తక్కువ చెల్లించినట్లయితే, మీరు ఆ మొత్తానికి 1% నెలవారీ వడ్డీని చెల్లించాలి. స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, వ్యాపార సంస్థలు వారి ఆదాయపు పన్ను బాధ్యత రూ. 10,000 దాటితే ముందస్తు పన్ను చెల్లించాలి. జీతం పొందుతున్న వ్యక్తులు వారి జీతం కాని ఆదాయపు పన్ను బాధ్యత రూ.10,000 దాటితే ముందస్తు పన్ను చెల్లించాలి. ఇతర ఆదాయంలో వాటాల అమ్మకం, ఆస్తి, అద్దె, ఖీణ వడ్డీ, ఫ్రీలాన్సింగ్ ఆదాయం మొదలైన వాటి నుండి వచ్చే మూలధన లాభాలు ఉంటాయి.

# ఓటమి దిశగా బంగ్లాదేశ్

స్పోర్ట్స్

కొలొంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ ఓటమి దిశగా సాగుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 115 పరుగులు మాత్రమే చేసింది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు బంగ్లాదేశ్ ఇంకా 96 పరుగులు వెనుకపడి ఉంది. లిట్టన్ దాస్ (13) క్రీజ్‌లో ఉన్నాడు. శ్రీలంక బౌలర్లు ధనంజయ డిసిల్వ (4-1-13-2), ప్రభాత్ జయసూర్య (15-2-47-2), తిరిండు రత్నాయకే (2.4-0-10-1), అశిత ఫెర్నాండో (8-1-22-1) చెలరేగడంతో బంగ్లాదేశ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో పేకమేడలా కూలుతుంది. బంగ్లా ఆటగాళ్లలో ఒక్కరు కూడా క్రీజ్‌లో కుదురుగా నిలబడలేకపోతున్నారు. ఇప్పటివరకు ఔటైన ఆరుగురు రెండంకెల స్కోర్లు చేయగలిగారు కానీ, ఒక్కరు కూడా భారీ స్కోర్ చేయలేకపోయారు. షద్మాన్ ఇస్లాం 12, అనాముల్ హక్ 19, మొమినుల్ హక్ 15, నజ్ముల్ షాంటో 19, ముష్ఫికర్ రహీం 26, మెహిది హసన్ 11 పరుగులకు ఔటయ్యారు. 290/2 స్కోర్ వద్ద ఇవాళ (మూడో రోజు) ఆటను ప్రారంభించిన శ్రీలంక మరో 168 పరుగులు జోడించి మిగతా 8 వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ బ్యాటర్ నిస్సంక తన సెంచరీకి మరో 12 పరుగులు జోడించి 158 పరుగుల వద్ద ఔటయ్యాడు. మరో ఓవర్‌నైట్ బ్యాటర్ ప్రభాత్ జయసూర్య తన వ్యక్తిగత స్కోర్‌కు మరో 5 పరుగులు జోడించి ఔటయ్యాడు. ఆతర్వాత వచ్చిన బ్యాటర్లలో కుసాల్ మెండిస్



(84) సెంచరీకి చేరువై ఔట్ కాగా.. కమిందు మెండిస్ (33) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. అంతకుముందు దినేశ్ చండీమల్ (93) తృటిలో సెంచరీ మిస్ కాగా.. లహీరు ఉడార 40 పరుగులు చేశాడు. మొత్తంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 458 పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు తీశాడు. నయీమ్ హసన్ 3, నహిద్ రాణా ఓ వికెట్ పడగొట్టారు. అంతకుముందు బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌటైంది. బంగ్లా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ షద్మాన్ ఇస్లాం (46) టాప్ స్కోరర్ కాగా.. మొమినుల్ హక్ (21), ముష్ఫికర్ రహీం (35), లిటన్ దాస్ (34), మెహిది హసన్ మిరాజ్ (31), నయీమ్ హసన్ (25), తైజుల్ ఇస్లాం (33) రెండంకెల స్కోర్లు చేశారు. అనాముల్ హక్ 0, కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో 8, ఎబాదత్ హొసేన్ 8 పరుగులకు ఔటయ్యారు. బంగ్లా ఇన్నింగ్స్‌ను అశిత ఫెర్నాండో (18-2-51-3), విశ్వ ఫెర్నాండో (19-4-45-2), సోనల్ దినుష (9.3-3-22-3), ధనంజయ డిసిల్వ (5-0-15-1), తిరండు రత్నాయకే (17-1-72-1) దెబ్బకొట్టారు. కాగా, రెండు టెస్ట్‌లు, మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ డ్రాగా ముగిసింది. ఆ మ్యాచ్‌లో ఇరు జట్లు ఆటగాళ్లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఇరు జట్ల తరఫున నాలుగు సెంచరీలు నమోదయ్యాయి. బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో రెండు ఇన్నింగ్స్‌ల్లో (148, 125 నాటౌట్) సెంచరీలు చేయగా.. ముష్ఫికర్ రహీం (163),పథుమ్ నిస్సంక (187) తమతమ తొలి ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేశారు.?

## ఆల్‌టైమ్ రికార్డు బద్దలు కొట్టిన కమిన్స్.. ఆసీస్ తొలి కెప్టెన్‌గా అరుదైన ఘనత

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ చరిత్ర సృష్టించాడు. అరవై రెండేళ్లుగా రిచీ బెనాడ్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డు బద్దలు కొట్టాడు. టెస్టుల్లో ఆస్ట్రేలియా తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన కెప్టెన్‌గా అవతరించాడు. వెస్టిండీస్‌తో మ్యాచ్ సందర్భంగా కమిన్స్ ఈ ఘనత సాధించాడు. విండీస్‌తో మూడు టెస్టులు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు అక్కడకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య బుధవారం (జూన్ 25) మొదలైన తొలి టెస్టుకు బార్బడోస్‌లోని కెన్నింగ్‌స్టన్ ఓవల్ మైదానం వేదిక. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పర్యాటక ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ చేసింది. విండీస్ పేసర్ల ధాటికి తాళలేక 180 పరుగులకే కుప్పకూలింది. వెస్టిండీస్ పేసర్లలో జేడన్ సీల్స్ ఐదు వికెట్లతో సత్తా చాటగా.. షమార్ జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. జస్టిన్ గ్రీవ్స్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ఈ క్రమంలో తమ మొదటి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆతిథ్య వెస్టిండీస్ 190 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ అత్యధికంగా మూడు వికెట్లు కూల్చగా.. జోష్ హాజిల్‌వుడ్, కెప్టెన్ కమిన్స్, బ్యూ వెబ్‌స్టర్ తలా రెండు వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. స్పిన్నర్ నాథన్ లియాన్‌కు ఒక వికెట్ దక్కింది. ఇక విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కమిన్స్ కేసీ కార్టీ (20), కెప్టెన్ రోస్టన్ ఛేజ్ (44) వికెట్లు తీయడం ద్వారా.. అరుదైన రికార్డు సాధించాడు. టెస్టుల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన ఆసీస్ కెప్టెన్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు రిచీ బెనాడ్ పేరిట ఉండేది. ఇక ఈ జాబితాలో ఓవరాల్‌గా పాకిస్తాన్



కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ ప్రథమ స్థానంలో ఉండగా.. కమిన్స్ రెండో స్థానానికి చేరుకున్నారు.

## మూడో సీజన్‌లో చెత్త ప్రదర్శన.. హెడ్‌కోచ్‌పై వేటు!



మహిళల ప్రీమియర్ లీగ్‌లో ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న యూపీ వారియర్స్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో జట్టు ప్రదర్శనతో తీవ్రంగా నిరాశ చెందిన యాజమాన్యం హెడ్‌కోచ్ జాన్ లెవిస్‌కు ఉద్వాసన పలికింది. నాలుగో సీజన్‌కు కొత్త కోచ్ ఆధ్వర్యంలో పక్కాగా సన్నద్ధం కావాలనే ఉద్దేశంతో లెవిస్‌పై వేటు వేసింది. ఈ విషయాన్ని శుక్రవారం యూపీ యాజమాన్యం ఎక్స్ వేదికగా వెల్లడించింది. 'మొదటి రోజు నుంచి మీరు మమ్మల్ని ఎంతగానో విశ్వసించారు. ఈ క్రమంలో యూపీ వారియర్స్ జట్టు ఎన్నో ఎత్తుపల్లాలు చవిచూసింది. ఫ్రాంచైజీలోని క్రికెటర్లు ఎన్నో విషయాలు నేర్చుకున్నారు. మీరు ప్రశాంతంగా ఉంటూనే జట్టు పురోగతి కోసం మనసుపెట్టి పనిచేశారు. కోచ్ జాన్ లెవిస్ మీ సేవలకు ధన్యవాదాలు. మీరు ఎల్లప్పుడూ యూపీ వారియర్స్ కుటుంబంలో సభ్యులే' అంటూ సోషల్ మీడియా పోస్ట్‌లో రాసుకొచ్చింది యూపీ ఫ్రాంచైజీ.

**ఆరంభ ఎడిషన్‌లో ప్లే ఆఫ్స్**

మహిళల క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించడం కోసం బీసీసీఐ 2023లో డబ్ల్యూపీఎల్‌ను ఆరంభించింది. తొలి సీజన్ నుంచి బరిలోకి దిగుతున్న ఐదు జట్లలో యూపీ వారియర్స్ ఒకటి. ఆరంభ ఎడిషన్‌లో జాన్ లెవిస్ మార్గనిర్దేశనంలో యూపీ జట్టు ప్లే ఆఫ్స్ వరకూ వెళ్లింది. నాకౌట్ పోరు ముంబై ఇండియన్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. నిరుడు జరిగిన టోర్నీలో యూపీ మూడు విక్టరీలతో నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తంగా డబ్ల్యూపీఎల్‌లో ఆ జట్టు 25 మ్యాచుల్లో తొమ్మిదింట మాత్రమే గెలుపొందింది. ఇంగ్లండ్ మాజీ ఆటగాడైన జాన్ లెవిస్‌కు కోచ్‌గా సుదీర్ఘ అనుభవం ఉంది. డబ్ల్యూపీఎల్‌లో యూపీ వారియర్స్‌కు కోచింగ్ ఇస్తూనే ఆయన నిరుడు నవంబర్ 22 నుంచి ఈ ఏడాది మార్చి వరకూ ఇంగ్లండ్ మహిళల టీమ్‌కు సేవలందించాడు. దేశవాళీలో కౌంటీ క్రికెట్‌లో గ్లౌసెస్టర్‌షైర్, సర్రేతో పాటు సస్సెక్స్ జట్లుకు సైతం ఆడాడు లెవిస్. అయితే.. దేశం తరఫున మాత్రం ఆయన కెరియర్ కొన్ని రోజులే కొనసాగింది. ఇంగ్లండ్ జెర్సీతో లెవిస్ ఒక టెస్టు, 13 వన్డేలు, రెండు టీ20లు ఆడాడంతే.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143